వై.ఎస్.ఆర్ జిల్లా....

ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై ఆయా దేవాలయాలను, ప్రాంతాలను పరిశీలించి అనంతరం పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు







వై.ఎస్.ఆర్ జిల్లా...

✅ ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై ఆయా దేవాలయాలను, ప్రాంతాలను పరిశీలించి అనంతరం పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు

జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్.పి శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ప్రొద్దుటూరు అదనపు ఎస్.పి ప్రేర్ణా కుమార్ తో కలిసి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. అమ్మవారిశాల, చెన్నకేశవస్వామి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం, కొర్రపాడు రోడ్డు లోని జమ్మి చెట్టు, ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతాలను సందర్శించి  సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్.పి ప్రేర్ణా కుమార్ కు జిల్లా ఎస్.పి గారు సూచించారు. ప్రజలకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా ట్రాఫిక్ కు అవాంతరం లేకుండా చూడాలని ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.